సాక్షి ఏలూరు

సోమవారం । 22 । ఏప్రిల్ । 2024



రసవత్తరంగా పోటీలు

నూజివీడులో రెండు రోజులుగా ఏపీ స్టేట్ 9వ అంతర్ జిల్లాల బాలుర, బాలికల జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. 8లో



వలసల జోరు

ఎన్నికల సమీపిస్తున్న సమయంలో వైఎస్సార్‌సీపీలో వలసలు మరింత జోరందుకున్నాయి. ఇతర పార్టీల నేతలు భారీగా వచ్చి చేరుతున్నారు. 8లో



రేషన్ బియ్యం స్వాధీనం

చింతలపూడి మండలం ప్రగడవరంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 8లో

న్యూస్‌రీల్

23న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు నామినేషన్



నూజివీడు: వైఎస్సార్ సీపీ నూజివీడు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఈనెల 23న నామినేషన్ వేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఆదివారం తెలిపాయి. ఉదయం 10 గంటల నుంచి ఎమ్మెల్యే కార్యాలయం ఉన్న ద్వారకా ఎస్టేట్ వద్ద నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు, అశేష జనవాహిని నడమ ఎమ్మెల్యే ప్రతాప్ నామినేషన్ వేసేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారన్నారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ వేస్తారని, పార్టీ శ్రేణులంతా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

రేపటి నుంచి గో పథకాల పునః ప్రారంభం

ద్వారకాతిరుమల: లంపీ స్కిన్ వ్యాధి ప్రభావం తగ్గడంతో ఈనెల 23 నుంచి ద్వారకాతిరుమల చిన వెంకన్న క్షేత్రంలోని గోశాలలో గో దత్తత, గో దానం పథకాలను తిరిగి ప్రారంభిస్తున్నట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు ఆదివారం తెలిపారు. గోవులను దత్తత తీసుకోదలచిన రైతులు, గోదానం చేసే భక్తులు కొండపైన గోసంరక్షణ శాలలో సంప్రదించాలని కోరారు.

చెల్లింపు వార్తల నిబంధనలు గమనించాలి

ఏలూరు (మెట్రో) : ఎన్నికల సమయంలో చెల్లింపు వార్తలపై నిబంధనలను పాటించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రింట్ మీడియాకు చేసిన సూచనలను ఆదివారం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ విడుదల చేశారు. మీడియాలో (ప్రింట్, ఎలక్ట్రానిక్) కనిపించే ఏదైనా వార్త నగదు లేదా వస్తువు విశ్లేషణ పరిగణనలోకి తీసుకుంటే వాటిని చెల్లింపు వార్తలుగా నిర్ధారించవచ్చన్నారు. ఎన్నికల సమయంలో పెయిడ్ న్యూస్ పబ్లికేషన్‌లకు దూరంగా ఉండేలా మార్గదర్శకాలను రూపొందించిందన్నారు.

ఫ్యాను జోరు.. ప్రతిపక్షాల బేజారు

జయహో జగన్

- ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు
- సీఎం జగన్ పాలనలో జరిగిన మేలును వివరిస్తూ ముందుకు..
- అడుగడుగునా ప్రజలు బ్రహ్మారథం
- తామంతా మీవెంటే అంటున్న జనం
- ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ అధికార వైఎస్సార్‌సీపీ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది. జిల్లావ్యాప్తంగా పార్టీ అభ్యర్థులు సీఎం జగన్ పాలనలో ప్రజలకు చేసిన మంచిని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. తమ గ్రామాలకు వచ్చిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజలు పూలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతున్నారు. అడుగడుగునా బ్రహ్మారథం పడుతూ నీరాజనాలు అర్పిస్తున్నారు. పార్టీ అభ్యర్థులు అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, యువతను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమం అందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.

జగనన్నను గెలిపించేందుకు సిద్ధం



భీమడోలు: పూళ్ల పంచాయతీ పరిధిలో వృద్ధురాలికి భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: జగనన్న గెలిపించేందుకు, వైఎస్సార్‌సీపీకి మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పూళ్ల పంచాయతీ పరిధిలోని ఎంఎం పురం, నాగేశ్వరపురం, వైఎస్సార్ కాలనీ, జగనన్న కాలనీల్లో ఆదివారం సాయంత్రం మేము సిద్ధం మాబూత్ సిద్ధం–మా ఊరికి వాసన్న కార్యక్రమంలో భాగంగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి చెంతకు చేరువ చేస్తే చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరీ తది తరులు వలంటీర్లను దూరం పెట్టించారని విమర్శించారు.



ఏలూరు టౌన్: ఏలూరు 29వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని

విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిచ్చారని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు 29వ డివిజన్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏలూరు కుమ్మరిరేవు దుర్గమ్మగుడి ప్రాంతం నుంచి ఎమ్మెల్యే నాని పాదయాత్రగా ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. సీఎం జగన్ పాలనలో ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందాయని, స్థలం, ఇల్లు కట్టించి ఇచ్చేందుకు సీఎం జగన్ ప్రయత్నిస్తే అడ్డుకునేందుకు చంద్రబాబు విశ్వప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోమారు మోసపూరితమైన, అమలు సాధ్యం కాని హామీ ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని, వాటిని ప్రజలు ఎవరూ విశ్వసించటం లేదని ఎమ్మెల్యే నాని అన్నారు.

జగన్ పథకాలే శ్రీరామరక్ష

పోలవరం రూరల్: సీఎం జగన్ పేదలకు అందించిన పథకాలే శ్రీరామరక్ష అని వైఎస్సార్‌సీపీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. పోలవరం మండలంలోని మండలంలోని చేగొంటిపల్లి, సింగన్నపల్లి , మామిడిగొంది, గుంజవరం, రేపల్లెవాడ గ్రామాల్లో ఆమె ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగనన్నను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా దేశంలోనే తొలిసారిగా ఇంటికే పథకాలు, ప్రభుత్వ సేవలను చేరువ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నేరుగా పథకాలు అందించారన్నారు.



పోలవరం రూరల్ : ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి



ఆగిరిపల్లి : కృష్ణవరంలో ఎన్నికల ప్రచారంలో నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

జగనన్నను మరోమారు ఆశీర్వదించండి

ఆగిరిపల్లి: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాగేందుకు సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఆగిరిపల్లి మండలంలోని కృష్ణవరం, సురవరం, కొమ్మూరు గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. సీఎం జగన్ విద్యా, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. గతంలో 600 హామీలతో అధికారంలోకి వచ్చి ఆ తర్వాత మేనిఫెస్టోని మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. పెనమలూరు నుంచి వలస వచ్చిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని మళ్లీ అక్కడికే సాగనంపడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ ప్రభుత్వానికి పేదల సంపూర్ణ మద్దతు ఉందన్నారు.

అప్పుడు పోటీ పడి.. ఇప్పుడు ఒక్కటై..

బలీయమైన శక్తిగా కైకలూరు వైఎస్సార్‌సీపీ



డీఎన్నార్, ఎమ్మెల్యే



జయమంగళ, ఎమ్మెల్సీ



బీవీ రావు

కైకలూరు : రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు.. శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఎవరూ ఉండరని అంటారు. కైకలూరు నియోజకవర్గంలో ఇటువంటి పరిస్థితి కనిపిస్తోంది. ఒకప్పుడు ప్రధాన పార్టీల అభ్యర్థులుగా నిలిచిన వారంతా ఇప్పుడు ఒకే గూటిన ఉన్నారు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) 9,357 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అప్పుడు టీడీపీ అభ్యర్థిగా జయమంగళ వెంకటరమణకు 72,771 ఓట్లు వచ్చాయి. అలాగే జనసేన అభ్యర్థిగా బుసనబోయిన వెంకటేశ్వరరావు (బీవీ రావు) 10,738 ఓట్లు రాబట్టారు. టీడీపీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న జయమంగళను పొమ్మనలేక చంద్రబాబు పొగబెట్టారు. దీంతో ఆయన టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరగా సీఎం జగన్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. అలాగే జనసేన ఇన్‌చార్జిగా ఉన్న బీవీ రావుకు అన్యాయం జరిగింది. పార్టీ కోసం కష్టిస్తే తీరా ఎన్నికల సమయంలో కనీసం మాట కూడా చెప్పకుండా పవన్ కల్యాణ్ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌కు సీటు కేటాయించారు. దీంతో మనస్తాపం చెందిన బీవీ రావు ఇటీవల సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌లో చేరారు. ఇలా గత ఎన్నికల్లో ప్రధాన పోటీదారులుగా నిలిచిన అభ్యర్థులు 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీలో కలిసి పనిచేస్తుండటం విశేషం.

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు

- ఉమ్మడి జిల్లాలో పార్టీలోకి క్యూ కడుతున్న టీడీపీ, జనసేన నేతలు
- ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీలో చేరికలు
- రాష్ట్రంలో వైఎస్ జగన్ సంక్షేమ పాలన బాగుందంటూ కితాబు

నిడమర్రు: గుణపర్రు గ్రామానికి చెందిన 25 మంది జనసేన పార్టీ యువకులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ పార్టీలో చేరుతున్న వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. పార్టీలోకి చేరిన పలువురు యువకులు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్టు చెప్పారు. జగనన్నను మరోసారి సీఎంగా, వాసు బాబును మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరినవారిలో కాకులపాటి సుభాష్, కాకులపాటి శ్రీకాంత్, పడమటి శివ ఆంజనేయులు, కాకులపాటి కిషోర్, పట్టపు శ్రీకాంత్, పసుపులేటి స్వరూప్, పసుపులేటి శ్రీనివాస్, గుండుబోగుల గణేష్, పట్టపు నాగు తదితర 25 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు పుప్పాల కన్నబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగేషు, కాకర్ల రాము, కొండేటి వెంకట రత్నం తదితరులున్నారు.


ఏలూరులో పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలతో కారుమూరి, ఆళ్ల నాని


వైఎస్సార్‌సీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ముస్లిం మైనార్టీలకు అండగా సీఎం జగన్

ఏలూరు టౌన్: రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు అండగా, రక్షణగా నిలిచేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేననీ, గతంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ ముస్లింల అభ్యున్నతికి 4 శాతం రిజర్వేషన్ కల్పించారని మంత్రి, తణుకు ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని సమక్షంలో ఏలూరు బీడీ కాలనీకి చెందిన ముస్లిం మైనార్టీ టీడీపీ కార్యకర్తలు వైఎస్సా ర్‌సీపీ నాయకులు సుల్తానా ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో వైఎస్సార్ సీపీ అఖండ విజయాన్ని సాధిస్తుందని, ఏడు అసెంబ్లీ స్థానాలు, ఏలూరు ఎంపీ సీటును కైవసం చేసుకోవటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లాలోని ఎమ్మెల్యే అభ్యర్థులకు ప్రజలు అండగా ఉన్నారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్నీ అమలు చేశారని, చరిత్రలో ఏ నాయకుడు 98 శాతం హామీలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పాలనతో ప్రజలకు చేరువయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, ఎస్కే సురియాభేగం, వహీదా, ఎస్కే ఆసిమ్, నగీనా, షబీనా, ఎస్కే బడే సాహెబ్, పార్టీ నాయకులు రిజ్వాన్, క్లస్టర్–3 పార్టీ అధ్యక్షులు మంచెం మైబాబు ఉన్నారు.

ఎంపీ కోటగిరి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేత మోరంపూడి


యండపల్లి టీడీపీ నాయకుడికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్

చింతలపూడి: యండపల్లి గ్రామానికి చెందిన టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు తన అనుచరులతో కలిసి వైఎస్సార్ సీపీలో చేరారు. చింతలపూడిలోని ఏఎంసీ కార్యాలయం వద్ద శనివారం ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు శ్రీనివాసరావుకు, అనుచరులకు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను చూసి వైఎస్సార్ సీపీలో చేరినట్టు చెప్పారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు కె.విజయరాజు, కె.సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించుకుంటామన్నారు. నాయకులు గిరి భోగారావు, గద్దే ప్రసాద్, తాటిపర్తి రాజు, మామిళ్ళపల్లి రాంబాబు, ఆర్వీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నౌడు


నౌడు వెంకట రమణ

భీమడోలు: రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నేత నౌడు వెంకట రమణ వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆదివారం ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి నియామక పత్రాలు అందాయని నౌడు వెంకట రమణ ఆదివారం రాత్రి విలేకరులకు తెలిపారు. దీంతో జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో ఇటీవల చేరిన బీసీ వర్గానికి చెందిన నౌడు వెంకట రమణకు కీలక పదవి వరించింది. నిడమర్రు మండలం పత్తేపురానికి చెందిన నౌడు వెంకట రమణ 2019 ఎన్నికల్లో ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత జనసేన పార్టీ విధానాలు నచ్చక పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల బీసీలకు మునుపెన్నడూ లేని విధంగా మేలు జరిగింది. దీంతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అనైతిక పొత్తు పెట్టుకుని అందరికీ మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం సరికాదని భావించి ఇటీవల సీఎం వైఎస్ జగన్ సమక్షంలో జనసేనను వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా నౌడు వెంకట రమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సీఎం వైఎస్ జగన్ ఈ పదవిని తనకు అప్పగించారని, సీఎంకు రుణపడి ఉంటానన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. ఉమ్మడి ఏపీలో 16 ఏళ్లుగా రాష్ట్ర బీసీ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సారథ్యంలో రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్‌గా పనిచేస్తూ బీసీ కులాల బలోపేతానికి కృషి చేస్తున్నానన్నారు.

వ్యక్తిపై తండ్రీకొడుకుల దాడి

కైకలూరు: పాతకక్షల నేపథ్యంలో దాడి చేసిన ఘటనపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. దొడ్డిపట్ల గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాసరావుతో అదే గ్రామానికి చెందిన పలకర్ల మారరాజు, కుమారుడు శ్రీనుకు గతంలో గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో గంగుల శ్రీనివాసరావు సైకిల్‌పై ఇంటికి వస్తుండగా అడ్డగించి తండ్రి, కొడుకులు దాడి చేశారు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై టి.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీతంపేట జనసేన నేతల చేరిక


సీతంపేట జనసేన నేత పచ్చా వసంత్, ప్రసాద్‌లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కొఠారు

దెందులూరు: సీతంపేట గ్రామ జనసేన నాయకుడు పచ్చా వసంత్, పచ్చా ప్రసాద్‌లు ఆదివారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కోటిపల్లి సురేష్, గ్రామ సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు ఆధ్వర్యంలో జనసేన నేతలకు పార్టీ కండువాలు వేసి ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పరసా గణేష్, వర్రె సత్తిబాబు, తిరుమలశెట్టి ప్రసాద్, రాంపండు, వెలివల ఉదయ్, ఎంపీటీసీ పులవర్తి వరమణి, నాయకులు సంతోష్, శ్రీనివాస్ ఉన్నారు.

కైకలూరులో చేరిన టీడీపీ, జనసేన నేతలు


కైకలూరులో పార్టీలో చేరిన వదర్లపాడు టీడీపీ, జనసేన నేతలు


ఆలపాడులో వల మేస్త్రీకి పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: రాష్ట్రంలో వైఎస్ జగన్ సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం కైకలూరులోని పార్టీ కార్యాలయం వద్ద వదర్లపాడు వైఎస్సార్ సీపీ నాయకులు ఘంటసాల సురేష్, వడుపు యేసుబాబు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 200 మంది టీడీపీ, జనసేన నాయకులు, మాజీ సర్పంచ్‌లు పోతగాని వీరయ్య, పెరుగు వెంకన్న, ఉపసర్పంచ్ వెలివెల నాగరాజులు అనుచరులతో కలిసి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఆలపాడు గ్రామానికి చెందిన చేపల పట్టుబడి వల మేస్త్రీ పరసా రామకృష్ణ, అతని అనుచరులు టీడీపీ, జనసేన పార్టీలను వీడి ఎమ్మెల్యే డీఎన్నార్ సమక్షంలో ఆలపాడులో ఆదివారం పార్టీలో చేరారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

కొఠారు సమక్షంలో చేరిన 20 కుటుంబాలు


వేగివాడలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి: మండలంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కె.కన్నాపురం, సీతంపేట, వేగివాడ గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి గెలుపు ఖాయమన్నారు. కూటమి వల్ల నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి మేలు జరగదన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసి పాటు పడదామన్నారు.

బీవీరావు సమక్షంలో గురజ జనసేన కార్యకర్తల చేరిక


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీవీ రావు

ముదినేపల్లి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కైకలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు బీవీ రావు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌గా వ్యవహరించిన బీవీ రావు ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్ సీపీలో చేరడం తెలిసిందే. ఈ సందర్భంగా గురజ గ్రామంలో శనివారం రాత్రి బీవీ రావు పర్యటించగా, పలువురు జనసేన పార్టీ కార్యకర్తలు బీవీరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా బీవీరావు మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ అభ్యర్థుల వల్ల నియోజకవర్గంలోని ప్రజలకు ఒరిగేదేమి లేదన్నారు. వీరిని గెలిపిస్తే నియోజకవర్గం అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. జనసేన, టీడీపీ పార్టీల తప్పుడు వైఖరి నచ్చక ఆయాపార్టీల కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. జగన్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితేనే సంక్షేమ పథకాలు అమలు కావడంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, డీఎన్నార్ కోడలు దూలం స్వాతి, పార్టీ నాయకులు పోకల దేవేంద్రగోపాలకృష్ణ, యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు పచ్చిగోళ్ళ రామకృష్ణ, నర్రా ప్రభు, నాగదేశి గణేషుబాబు, బుర్ల కిరణ్ యాదవ్, అల్లాడి సతీష్, పృధ్వీ పాల్గొన్నారు.

ఆటపాకలో గౌడ సంఘీయుల చేరికలు


ఆటపాక సమావేశంలో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ, ఎంపీ అభ్యర్థి కారుమూరి

కైకలూరు: రాష్ట్రంలో బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ అన్నారు. ఆటపాక ఎమ్మెల్సీ నివాస సమీప గ్రౌండ్‌లో నియోజకవర్గ గౌడ, శెట్టిబలిజ ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. తొలుత ఏలూరు రోడ్ నుంచి ర్యాలీగా గౌడ సంఘీయులు తరలివచ్చారు. రాష్ట్ర గౌడ సంఘం వైస్ చైర్మన్ పోసిన చెంచు రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో నియోజకవర్గానికి చెందిన చెంచు రామారావుకు రాష్ట్ర స్థాయి పదవిని కేటాయించాలని సీఎంకు చెబుతానన్నారు. నామినేటెడ్ పదవుల్లో సైతం గౌడలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. ఎంపీ కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ 130 పర్యాయాలు పేదల కోసం బటన్ నొక్కిన సీఎం వైఎస్ జగన్‌ను గెలిపించడానికి నియోజకవర్గంలో రెండు బటన్లు ఎమ్మెల్యే డీఎన్నార్, ఎంపీగా తనకు నొక్కాలని కోరారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కూటమి నేతలు ప్రలోభపెట్టి నాయకులు, కార్యకర్తలను పార్టీలలో చేర్చుకుంటున్నారని, దీనికి కార్యకర్తలు అధైర్యపడవద్దన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ విజయం సాధిస్తారని చెప్పారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పలువురికి పార్టీ కండవాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర గౌడ సంఘ కార్పొరేషన్ చైర్మన్ మాధు శివరామకృష్ణ, వైఎస్సార్ సీపీ నేత బీవీ రావు, ఉమ్మడి కృష్ణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు జోగి సురేష్, నాయకులు రాజులపాటి యశోదరావు, శొంఠి కుమారస్వామి, పోతగాని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా పడి యువకుడి మృతి

కె.గంగవరం: మండల పరిధిలోని కుందూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల శ్రీనివాసరావు (27) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా ముసునూరు మండలం ముసునూరు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు ప్యాసింజర్ ఆటోలో పుణ్యక్షేత్రాల దర్శనానికి ఆదివారం ఉదయం బయలుదేరాడు. అప్పనపల్లిలో స్వామివారి దర్శనం అనంతరం పంటుపై ముక్తేశ్వరం నుంచి కోటిపల్లి వచ్చి శ్రీఛాయా సోమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అక్కడ నుంచి ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయానికి బయలుదేరి వెళుతుండగా కుందూరు వచ్చేసరికి తాడిగొయ్యి నుంచి వస్తున్న మోటారు సైకిల్‌ను తప్పించే క్రమంలో ఆటో తిరగబడింది. ఆటోలో ఉన్న శ్రీనివాసరావు కిందపడడంతో తలపై బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కె.గంగవరం ఎస్సై జానీ బాషా సిబ్బందితో కుందూరు చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ముగ్గురు భక్తులు వేర్వేరుగా ఆదివారం రూ.3,26,232 లను విరాళంగా అందజేశారు. పెదవేగి మండలం విజయరాయికి చెందిన దేవినేని వాసవి, కుటుంబ సభ్యులు రూ.1,25,116, కామవరపుకోటకు చెందిన ఘంటా పవన్‌కుమార్ రూ.1,01,116, హైదరాబాద్‌కు చెందిన కె.సుబ్బలక్ష్మి రూ.1 లక్ష శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి జమ చేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, అన్నదాన ట్రస్టు సూపరింటెండెంట్ రాజు విరాళం బాండ్ పత్రాలను అందించారు.

రసవత్తరంగా బాస్కెట్‌బాల్ పోటీలు

- నేడు సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మ్యాచ్‌లు
- నూజివీడులో 9వ అంతర్‌జిల్లాల బాలుర, బాలికల జూనియర్ పోటీలు


నూజివీడులో కర్నూలు, వైజాగ్ జట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న మ్యాచ్

నూజివీడు: పట్టణంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఏపీ స్టేట్ 9వ అంతర్ జిల్లాల బాలుర, బాలికల జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ఏపీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. బాలికల విభాగంలో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, అనంతపురం జిల్లా జట్లు సెమీస్‌కు చేరాయి. అలాగే బాలుర విభాగంలో లీగ్ పోటీలు ముగిసి క్వార్టర్ ఫైనల్స్ నిర్వహిస్తున్నారు. క్వార్టర్ ఫైనల్స్‌లోకి తూర్పు గోదావరి, గుంటూరు, కర్నూలు, వైజాగ్, అనంతపురం, నెల్లూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జట్లు చేరాయి. కర్నూలు–వైజాగ్ జట్ల మధ్య మ్యాచ్ ముగిసే సమయానికి 48–48 స్కోర్‌తో సమానంగా నిలవడంతో అదనపు సమయం ఇచ్చి మ్యాచ్ కొనసాగించారు. ఈ ఉత్కంఠ పోరులో వైజాగ్ జట్టు కర్నూలు జట్టుపై 57–55 స్కోర్ తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరింది. సెమీఫైనల్స్, ఫైనల్స్ మ్యాచ్‌లు సోమవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తనిఖీల్లో రూ.లక్ష నగదు పట్టివేత

ఉంగుటూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉంగుటూరు శివారులో జాతీయ రహదారిపై అధికారులు ఆదివారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఓ వ్యక్తి నుంచి రూ.1 లక్ష నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్డీఓ ఖాజావల్లీ చెప్పారు. తణుకు నుంచి పెదవేగి వెళుతున్న తణుకుకు చెందిన వల్లూరి సుధాకర్ నుంచి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

అత్యాచారయత్నం కేసులో నిందితుడి అరెస్టు

కైకలూరు: ఒంటరి మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన కేసులో ఓ యువకుడిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్సై టి.రామకృష్ణ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెంచికలమర్రు గ్రామంలో ఓ మహిళకు భర్త నాలుగేళ్ల క్రితం మరణించాడు. కుమార్తెకు ఇటీవల వివాహం చేసి పంపించింది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన ముంగర ఫణికుమార్ అనే యువకుడు ఒంటరిగా ఉంటున్న ఆమె ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. మహిళ కేకలు వేయడంతో స్థానికులు వచ్చేసరికి ఫణికుమార్ పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

చింతలపూడి: ప్రగడవరం గ్రామంలో నున్న రమేష్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా పౌర సరఫరాల అధికారికి వచ్చిన సమాచారం మేరకు స్థానిక సివిల్ సప్‌లెస్ డీటీ జరీనా సిబ్బందితో తనిఖీ చేయగా 2 టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు కనుగొన్నారు. ఇంటి యజమానిపై పౌర సరఫరాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు డీటీ తెలిపారు.